01ATP25_01ATP25.qxd 25-09-2024 PM 10:58 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 26 సెప్టెంబర్ 2024 | పేజీలు : 04


# గ్రూపు తగాదాలను పార్టీలకు ఆపాదిస్తారా ?

- రాముల వారి రథం దగ్ధం ఘటన బాధాకరం
- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఈ ఘటనను వైసిపికి అంటగట్టే ప్రయత్నం
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**

కణేకల్లు మండలం హనకనహాల్ గ్రామంలో గ్రూపు తగాదాలతో జరిగిన ఓ ఘటనను రాజకీయ పార్టీలకు అపాదిస్తారా అంటూ వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఎస్‌పి స్థాయిలో వున్న వ్యక్తి అధికారపార్టీకి ఊడిగం చేస్తారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో మత రాజకీయాలు చేస్తున్న కుట్రదారులకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. బుధవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కణేకల్లు మండలం హనకనహాల్ గ్రామంలోని రాముల వారి రథాన్ని కొంత మంది కాల్చడం బాధాకరమన్నారు. గ్రామంలోని అన్నదమ్ములు కలిసి 20 లక్షలతో ఎవరి సహాయం లేకుండా రథాన్ని చేయించారన్నారు. ఈ గ్రామంలో రాజకీయ పార్టీల కంటే గ్రూపులుగా వున్న వారే ఎక్కువగా గతంలోనూ అనేక సంఘటనలు గ్రూపుల వారిగా జరిగాయన్నారు. రథం దగ్ధం జరిగాక మొదల పోలీసులు, కలెక్టర్ విచారణ చేసి ఇది వ్యక్తిగత కక్షలతో జరిగిందని తెలియచేశారన్నారు. స్వయంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గ్రామాన్ని సందర్శించి అందరితో మాట్లాడి ఇది రాజకీయాలకు సంబంధం లేదని బహిరంగంగా ప్రకటించారన్నారు. వ్యక్తిగత కక్ష ఈర్ష్యతో జరిగిందని భావిస్తున్నట్లు కాలువ ప్రకటించారన్నారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. మేము అలా చేస్తారని అనుకున్నాం కాని సిఎం చంద్రబాబు నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే దీన్ని వైసిపికి అంటకట్టే ప్రయత్నం చేశారన్నారు. రాష్ట్రంలో కుటిల రాజకీయాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలను వారి చేతుల్లో పెట్టుకుని వాడుకుంటున్నారన్నారు. కుట్ర రాజకీయాలు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యన్నారు. తిరుమల ఘటనపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని కోరుతున్నా ఎందుకు పట్టించుకోలేదని సిట్ ఏర్పాటు చేశారన్నారు. చంద్రబాబు ఆదీనంలో సిట్ పనిచేస్తుందని ప్రజలంతా గమనించాలన్నారు.

**28న ఆలయాల్లో ప్రత్యేక పూజలు :**

తిరుమల పవిత్రతను ప్రసాదం విశిష్టతను చంద్రబాబు అపవిత్రం చేశారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. దీనిపై ప్రక్షాళన చేసేందుకు ఈ నెల 28 శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## హనకనహాళ్‌లో రథానికి నిప్పంటించిన
# ఘటనను ఛేదించిన పోలీసులు

- అదే గ్రామస్తుడి పనే ఒక్కరి అరెస్టు రథం తయారీలో గ్రామస్తుల సహకారం, చందాలు తీసుకోలేదనే అక్కసుతో ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు వెల్లడి... - ఈ ఘటనపై విలేఖర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి పి.జగదీష్



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**కణేకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

కణేకల్లు మండలంలోని హనకనహాళ్ గ్రామంలోని రథానికి నిప్పంటించిన ఘటనను పోలీసులు ఛేధించారు. అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు బొడిమల్ల ఈశ్వర్‌రెడ్డిని అరెస్టు చేశారు. జిల్లాఎస్పీ పి.జగదీష్ జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ ఘటనపై విలేఖర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి జగదీష్ మాట్లాడుతూ సోమవారం రాత్రి సమయంలలో కణేకల్లు మండలం హనకనహాళ్ గ్రామంలో శ్రీరాముల స్వామి రథమును రథ మండపములో భద్రపరిచి ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రథ మండపమునకు వేసిఉన్న తాళాలను పగులకొట్టారు. రథ మండపములోకి ప్రవేశించి భద్రపచిఉన్న రథముపై పెట్రోల్, కిరోసిన్ పోసి నిప్పు పెట్టడం జరిగిందన్నారు. రథానికి పరిసరాలలో నివసించే గ్రామస్తులు గమనించి మిగతా గ్రామస్తుల సహాయంతో మంటలు అర్పడం జరిగింది. ఈ ప్రమాదంలో రథము ముందు బాగము కాలిపోయినది. దీనిపై కణేకల్లు పోలీసు స్టేషన్ నందు బుధవారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలంలో డాగ్‌స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ క్లూస్ టీంల యొక్క సేవలు కూడా వినియోగించుకున్నామన్నారు. హనకనహాళ్ గ్రామంలో శ్రీరాములు వారి రథాన్ని 2022వ సంవత్సరం నందు హనకనహాళ్ గ్రామస్తుడు ఎర్రిస్వామిరెడ్డి అన్నదమ్ములు సుమారుగా రూ.20లక్షల రూపాయలు వెచ్చించి రథాన్ని తయారు చేయడమైనది. ఈ రథము తయారు చేయు సమయంలో ఎర్రిస్వామిరెడ్డి కుటుంబ సభ్యులే రథాన్ని స్వయంగా తయారు చేయించారు. తద్వారా గ్రామస్తుల మధ్యన విభేదాలు ఏర్పడ్డాయి. ఆ కారణంగా మంగళవారం రాత్రి రథమును కాల్చివేశారన్నారు. దర్యాప్తులో భాగంగా మంగళవారం కళ్యాణదుర్గం డీఎస్పీ రవికుమార్ పర్యవేక్షణలో రాయదుర్గం రూరల్ సీఐ కే.వెంకటరమణ, కణేకల్లు ఎస్సై నాగమధు, డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి వారిసిబ్బంది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బొడిమల్ల ఈశ్వర్‌రెడ్డి, హనకనహాళ్ గ్రామం వ్యక్తిని అరెస్టు చేసామని రిమాండ్ నిమిత్తం కోర్టు ముందు హాజరుపరుస్తామని తెలిపారు. తదుపరి ముద్దాయి బోడిమల్లఈశ్వర్‌రెడ్డిని పోలీస్ కస్టడి కి తీసుకొని ఈనేరములో ఇంకా ఎవరి పాత్ర అయినా భాగస్వామ్యం ఉన్నదా అని గుర్తించడం జరుగుతుందున్నారు.

# పిఎంశ్రీ అమలులో జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

పిఎం శ్రీ అమలులో దేశంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలపాని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పిఎం శ్రీ పథకంపై సంబంధిత అధికారులతో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1741 పాఠశాలలు వుండగా అందులో పిఎంశ్రీ కింద 42 పాఠశాలలను గుర్తించడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, బాలికల మరుగుదొడ్లు, శానిటరీ ప్యాడ్స్, ఫర్నీచర్, సైన్స్‌ల్యాబ్, ఫిజికల్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్ ఏర్పాటు, ఇంటర్‌నెట్ సౌకర్యం, ఐసిటి ల్యాబ్, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, తదితర 21 రకాల వసతులు తప్పనిసరిగా కల్పించాలన్నారు. కష్టపడి పనిచేస్తున్న అధికారులకు సహకారం అందిస్తామన్నారు. పిఎం శ్రీ పాఠశాలల్లో ఉపాధి హామీ కింద ప్లేగ్రౌండ్స్‌లోరాళ్లను తొలగించాలని నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. పిఎం శ్రీ పాఠశాలల్లో డిఎఫ్ఒ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని పాఠశాలలపై మానిటర్ చేయాలని అధికారులతో డిసిఒ సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఆయా శాఖల అధికారులతో పిఎం శ్రీకి సంబంధించి వాట్సాప్ గ్రూప్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. పనుల కోసం అవసరమైన నిధులను ఉపయోగించుకోవాలన్నారు. అన్ని చోట్లా నాణ్యమైన టీచర్లు వుండాలని వారు ఉత్తమ విద్యాబోధన విద్యార్థులకు బోధించాలన్నారు. వారందరూ వారికి కేటాయించిన క్వార్టర్లలో వుండాలని క్వార్టర్లను బాగుచేయించాలన్నారు. టీచర్లకు దిశ నిర్దేశం చేయాలన్నారు. విద్యార్థులతో ఆటలు ఆడించాలని ఆటలు ఆడించడం ద్వారా పిల్లలు బాగా చదివి ఫలితాలు ఉత్తమంగా వస్తాయని పిఇటిలు, పిడిలు కష్టపడి పనిచేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఏపిసి నాగరాజు, డిఇఒ వరలక్ష్మి, డ్వామా పిడి విజయలక్ష్మి, డిసిఒ మురళీకృష్ణ, డిఇఒ వెంకటరమణనాయక్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ సుజాత, డిస్‌డిఒ ప్రతాప్‌రెడ్డి, ఏపి బిసిడబ్ల్యు రెసిడెన్సియల్ స్కూల్ కన్వీనర్ ప్రిన్సిపాల్ సంగీతకుమారి, అన్ని మండలాల ఎంఇఒ-2లు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఎడిసిసి'లో తగ్గిన రూ.25 కోట్ల డిపాజిట్లు

- తిరోగమనంలో సొసైటీలు - పక్కదారిపడుతున్న ఆప్కాబ్ నిధులు
- అడుగడుగునా అవినీతి, అక్రమాలు - అస్తవ్యస్థంగా పరిపాలన వ్యవస్థ - జీతాలు అందక ఉద్యోగుల అవస్థలు




**అనంతపురం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం జిల్లా సహకార బ్యాంకు (ఎడిసిసి) పరిధిలో ఉన్న పలు సొసైటీల్లో రూ.25 కోట్ల మేర డిపాజిట్లు తగ్గాయి. దీంతో ఎడిసిసి బ్యాంకు తిరోగమనంలో వెళ్తోంది. ఆప్కాబ్ నుంచి వచ్చిన నిధులు కూడా పక్కదారి పడుతున్నాయి. నష్టాల పేరుతో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. కానీ ఎడిసిసి జిల్లా కేంద్రంలోని కొందరు అధికారులు మాత్రం అందినంత దోచుకుంటున్నారని, తమకు జీతాలు ఇవ్వాలంటే నష్టాల సాకు చెబుతున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడుగడుగునా అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటుడడంతో డిపాజిట్ దారులు కూడా భయాందోళనకు గురవుతున్నారు.

అనంతపురం జిల్లా సహకార బ్యాంకు (ఎడిసిసి) పరిధిలో మొత్తం 114 సొసైటీలు ఉన్నాయి. ఈ సొసైటీలలో సుమారు 400 మందిపైన ఉద్యోగులు ఉన్నారు. వీరికి ఇప్పటి వరకు 7 నెలలుగా జీతాలు అందలేదు. కేవలం 12 సొసైటీలు మాత్రమే లాభాల్లో ఉన్నాయి. మిగిలవన్నీ నష్టాల్లో ఉన్నాయి. దీనికి ప్రధాన కారణంగా బ్యాంకు ఉన్నతాధికారి వైఖరునని పలువురు బహిరంగంగా వాపోతున్నారు. ఉన్నతాధికారి పోకడ వల్ల ఉద్యోగుల్లో విభేదాలు వచ్చాయని, పరిపాన వ్యవస్థ అస్తవస్తంగా మారిందని ఉద్యోగులు స్వయంగా చెప్పుకుంటుండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జీతాలు అందక కొంత మంది ఉద్యోగులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంత జరుగుతున్నా బ్యాంకు ఉన్నతాధికారి చీమకుట్టినట్టు లేదని ఉద్యోగ సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆప్కాబ్ నిధులు పక్కదారి పడుతున్నాయి. సొసైటీ అభివృద్ధికి, రైతుల శ్రేయస్సు కోసం ఆప్కాబ్ నుంచి వచ్చే నిధులన్నీ కొంత మంది ఉన్నతాధికారుల జేబుల్లోకి వెళ్తున్నాయని విమర్శలున్నాయి. ఒక్కొక్క సొసైటీల పరిధిలో 3 గోడౌన్లను రూ.70 లక్షల రూపాయలతో నిర్మించారు. అవన్నీ ఇప్పుడు శిథిలావస్థకు చేరుకున్నాయి. సొసైటీల పరిధిలో 2.10 కోట్ల రూపాయలతో నిర్మించిన గోడౌన్ల గురించి పట్టించుకునే నాథుడే లేడు. వాటి నిర్మాణ సమయంలో బిల్లుల చెల్లింపుల్లో రూ.లక్షల్లో చేతులు మారినట్టు సమాచారం. నాసిరక నిర్మాణాలతో గోడౌన్లను కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి.

అనంతపురం జిల్లా సహకార బ్యాంకు (ఎడిసిసి) పరిధిలో పని చేస్తున్న ఉద్యోగుల బాగోగులు గురించి పట్టించుకునే నాథుడే లేడు. 7 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా బ్యాంకు ఉన్నతాధికారులు మాత్రం వారి జీతాలు రూ.లక్షల్లో తీసుకుంటూ ఆయా సొసైటీల్లో చిరుద్యోగుల కడుపు మాడుస్తున్నారు. జీతాలు అందక వారి జీవనం అస్తవ్యస్తంగా మారింది. అప్పులు చేసి కుటుంబాన్ని పోషించాల్సి దుస్థితి నెలకొంది. కొందరైతే ఏకంగా కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా రూ.లక్షలు చేతులు మారి, కొందరు అధికారుల జేబుల్లోకి వెళ్తున్నాయి. హెచ్ఆర్‌పి వర్తింపజేయకపోవడంతో రావాల్సిన నిధులు కూడా ఆగిపోయాయి. ఆప్కాబ్ నుంచి వచ్చిన రూ.10 కోట్ల నిధులు మాయం అయ్యాయి. సిబ్బంది జీతాల కోసం వచ్చిన నిధులు ఏమయ్యాయన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.

ఆయా సొసైటీలలో పరపతి, పరపతియేతర రుణాలు, లావాదేవీలు చేస్తుంటారు. ఈ లావాదేవీలల్లో రూ.కోట్లు చేతులు మారుతున్నాయి. ఆప్కాబ్ నుంచి ఎడిసిసికి కోట్ల రూపాయల్లో నిధులు వస్తాయి. అక్కడ వ్యవసాయ రుణాలను మంజూరు చేస్తారు. మార్టిగేజ్ చేసి రుణాలను ఇస్తారు. ఎక్కువ భాగం మార్టిగేజ్ చేసిన రుణాలను ఇస్తున్నారు. ఇలా రుణాలు మంజూరు చేస్తే ఇచ్చిన రుణంలో 10 శాతం డబ్బు ఆయా సొసైటీ అధికారులకు, పెద్దలకు ఇవ్వాల్సిందే. ఈ 10 శాతం డబ్బును డిపాజిట్ అంటూ నమ్మబలికి ఆయా సొసైటీల పెద్దలు, అధికారులు స్వాహా చేసినట్టు సమాచారం. చివరకు చాలా మంది రుణాలు చెల్లించినా ఆ రుణాలు అలాగే ఉన్నట్టు, చెల్లించలేదన్నట్టు చూపుతూ రూ.లక్షల్లో అక్రమాలకు పాల్పడినట్టు తెలుస్తోంది. పరపతియేతర రుణాలు, లావాదేవీల పేరుతో చాలా సొసైటీలలో బోగస్ అకౌంట్లను తెరిచి, వారి కుటుంబ సభ్యుల పేర్లతో అకౌంట్లను తెరిచి రూ.లక్షల్లో అవినీతి అక్రమాలకు పాల్పడినట్టు తెలుస్తోంది.

**రూ.25 కోట్ల డిపాజిట్లు తగ్గాయి...**

**ఎడిసిసి బ్యాంకు ఇన్‌ఛార్జి సిఇవో సురేఖరాణి**



ఎడిసిసి బ్యాంకు పరిధిలో రూ.25 కోట్ల డిపాజిట్లు తగ్గాయి. డిపాజిట్లతో పాటు రుణ వితరణ కూడా తగ్గింది. రుణ వితరణకు పాలక వర్గం ఆమోదం లభించాల్సి ఉంది. అన్ని సొసైటీలలో రుణ వితరణ బాగా తగ్గింది. తమ బ్యాంకులోనే కాక వాణిజ్య ఇతర బ్యాంకుల్లో కూడా డిపాజిట్లు తగ్గాయి. డిపాజిట్లపై కేంద్ర ప్రభుత్వం పన్ను విధించడం కూడా ఒక కారణం. సిబ్బంది చర్చించి డిపాజిట్‌దారుల సంఖ్యను రుణ వితరణను పెంచే కార్యచరణ రూపొందిస్తున్నాం.

# పెరటికోళ్ళ పెంపకం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై అవగాహన కల్పించండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**

రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా పెరటి కోళ్లపెంపకం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెంట్‌పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సాయి అరామం నందు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం ట్రాన్స్‌ఫార్మ్ అమలుపై వ్యవసాయ అనుబంధ రంగాల జిల్లా అధికారులు, రైతులుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పొలాల్లో భద్రత, పశువుల ఉత్పత్తి పద్ధతులను మెరుగుపరచడానికి ట్రాన్స్‌ఫార్మ్ కొత్త విధానాలను ఉపయోగించడం జరుగుతుందని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాసింగ్ గిఫ్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ (పిజిపిఎల్) అనేది హైపర్ ఇంటర్నేషనల్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అంతర్జాతీయ లాభాపేక్ష లేని సంస్థ అని, పశుసంపద, వ్యవసాయ జోక్యాల ద్వారా చిన్నకారు రైతులు కోసం పేదరికాన్ని తగ్గించడం, జోవనోపాధిని పెంచడం లక్ష్యంగా ఉందన్నారు. పిజిపిఎల్, యుఎస్ఎఐడి, కార్గిల్, ఇంటర్నేషనల్‌తో సహా ఒక కన్సార్టియం ద్వారా అమలు చేయడబడిన ఒక వినూత్న చొరవ ఫామ్ అవుట్‌పుట్ రిస్క్ మిటిగేషన్ (ట్రాన్స్‌ఫార్మ్) ప్రాజెక్ట్ కోసం ట్రాన్స్‌ఫార్మేషనల్ స్ట్రాటజీస్ పేరుతో అమలు చేస్తోందన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో రోళ్ళ, తనకల్లు మండలాల్లోని 32 గ్రామాల్లో ఈ ప్రాజెక్టు పని చేస్తోందని, ఈ ప్రాజెక్టు నుండి మంచి ఫలితాలుసాధించి రైతుల అభిప్రాయాలను ఇతరులకు తెలియజేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. రాష్ట్రంలో అనంతపురం, శ్రీసత్యసాయి, నంద్యాల, కర్నూలు, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలో మొదలై అనేక జిల్లాలో బివైపిని ప్రోత్సహించడానికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పై కార్యక్రమాలు చేదపుతున్నాము. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టుమేనేజర్ రవికాంత్, వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, పశుసంవర్థక శాఖ అధికారి కృష్ణచైతన్య, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎపిడి డ్వామా రవిశంకర్, ఎపిడి డిఆర్‌డిఎ రామ్మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో వైసిపి కార్యకర్తలపై దాడిని ఖండించిన మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్



ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని పరామర్శిస్తున్న జిల్లా నాయకులు

**ధర్మవరం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలోని సబ్‌జైలు వద్ద వైసిపి కార్యకర్తలను పరామర్శించడానికి వెళ్లిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కూటమి నేతలు అడ్డుకునే ప్రయత్నంలో వైసిపి కార్యకర్తలపై, ఓ మీడియా రిపోర్టర్‌పై విచక్షణా రహితంగా దాడికి పాల్పడడమే కాకుండా వారిపైనే కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు. బుధవారం ధర్మవరంలోని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకరామిరెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఫ్యాక్షన్ లేకుండా ప్రశాంతమైన వాతావరణం నెలకొంది కానీ కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అనేక చోట్ల దాడులు జరగడం దాడిలో గాయపడిన వారు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేకపోవడం చూస్తున్నామన్నారు. ధర్మవరంలో జరిగిన ఘటనతో ఈ మహాకూటమి మళ్లీ ధర్మవరంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు ఊతం పోస్తోందన్నారు. ఇలాంటి అల్లర్లు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రశాంతమైన వాతావరణం కలిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్, రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర, జిల్లా వైసిపి నాయకులు వున్నారు.

# ధర్మవరంకు వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**ధర్మవరం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

వైసిపి అధినేత మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరలో ధర్మవరం పర్యటనకు వస్తున్నట్లు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మవరంలో పోలీసుల చర్యలు, అధికారపార్టీ నాయకుల కవ్వింపు చర్యలు క్రైమ్ ప్రోత్సహించే విధంగా వున్నాయని స్థానిక పరిస్థితులపై జగన్‌మోహన్‌రెడ్డికి తెలియచేయడమే కాకుండా ధర్మవరంలో శాంతి భద్రతల దృష్ట్యా ధర్మవరం నియోజకవర్గం ప్రజల ప్రశాంతత కోసం స్వయంగా జగన్‌మోహన్‌రెడ్డి ధర్మవరం చేరుకుని మొన్నటి రోజు ధర్మవరం సబ్‌జైలు వద్ద దాడుల ఘటనలో గాయపడిన వైసిపి కార్యకర్తలను పరామర్శించి స్వయంగా జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నామని వెంకటరామిరెడ్డి తెలిపారు.


B.E.S.T Innovation University
Bharatiya Engineering Science & Technology Innovation University (BESTIU)
(Established Under Act No.3 of 2016 of Govt of Andhra Pradesh & Recognized under sections 2(f) & 22 of UGC Act, 1956)
University CODE: 20031
College of Agriculture Science & Applied Research offers courses in:
B.Sc. (Hons) Agriculture
Log on for more Information: https://application.bestiu.edu.in/
Web Counselling: Excercise of Web Options starts from 25-09-2024 to 27-09-2024
Contact for Admissions: 7989171905, 94927 25055, 63047 53688

02ATP27_02ATP27.qxd 25-09-2024 PM 10:36 Page 1



## పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన ఏఓ సరిత

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త,



పొలం పిలుస్తుంది కార్యక్రమం

మండల కేంద్రం లోని తీటకల్లు, బొమ్మగానిపల్లి గ్రామాలలో భుధవారం ఏఓ సరిత, అగ్రికల్చర్ అసిస్టెంట్ లతో కలిసి రైతుల పొలాలలోకి వెళ్ళి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పంటలపై అవగాహన వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యవసాయంలో రైతులు అధునిక యంత్రాలు వాటిపనితీరు అధునిక పద్ధతితో రైతులు వ్యవసాయం చేస్తే లాభసాటిగా రైతులు లాభాలను ఎలాపొందాలో రైతులకు వివరించారు. రైతులు ఈక్రాప్‌బుకింగ్ చేసుకొన్న రైతులు ఈకేవైసి ఈనెల 26 లోపు చేయించుకోవాలని అన్నారు.

## రైతులకు ప్రత్యన్మయ విత్తనాలు ఉలవలు,పెసలు పంపిణీ చేసిన జడ్‌పిటీసి ప్రభావతి

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త,



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని రైతుభరోసా కేంద్రంవద్ద రైతులకు ప్రత్యన్మయ పంటల సాగుకు అవసరమైన ఉలవలు, పెసలు రైతులు అందించే కార్యక్రమంలో భాగంగా ఎంయల్ఎ అమిలినేని సురేంద్రబాబు అదేశాలమేరకు జడ్‌పిటీసి ప్రభావతమ్మ తెదేపా నాయకులతో కలిసి రైతులకు ఉలవలు, పెసలు అందించారు. రైతులు ప్రత్యన్మయ పంటల సాగుచేసి అధికలాభాలు పొందాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగేంద్ర, తెదేపా బూత్ కన్వీనర్ పరమేష్, వడ్డే వెంకటేశులు, కృష్ణప్ప, గౌడప్ప, ఎస్సీ తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు

## రాజగోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన భరసముద్రం నాయకులు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త,



రాజగోపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

భైరసముద్రం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు లక్ష్మణ్ణ తెదేపా మండల కన్వీనర్ పాటబండ్ల శ్రీరాములుతో కలిసి కళ్యాణదుర్గం ఎంయల్ఎ అమిలినేని బావమరిది రాజగోపాల్‌ను ప్రజావేదికవద్ద పర్యాద పూర్వకంగా కలిసి పూష్పగుచ్ఛం దుస్సాలువాతో సత్కరించారు అనంతరం భైరసముద్రం గ్రామంలోని సమస్యలను వివరించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న పాతన్న, చిట్టయ్య, ఏకుల జయన్న, దూదేకుల సిద్దయ్య తదితరులు కలిశారు.

## నివాళులర్పించి సంతాపం తెలిపిన బండి

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



పూలమాలవేసి నివాళులు అర్పించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మృతుడి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందించారు. రాయదుర్గం పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసముంటున్న మేస్త్రి నాయకుల మారెన్న(50)బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు, ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, మేస్త్రీ గుండు మారన్న, మిత్రులు న్యాయవాధి సూర్యజాన్సన్, గొల్ల అశోక్, భీమరాజులుతో కలిసి మృతుడి ఇంటికి చేరుకొని నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం మృతుడి భార్య ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి దహన సంస్కారాలకు మృతుడి సతీమణికి రూ.5,100లు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు ఆయన వారికి తెలిపారు.

## ఘనంగా శ్రీదీన్ దయాళ్ 108వ జయంతి

రాయదుర్గం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



నివాళులర్పిస్తున్న బిజెపి నాయుకులు

పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం జనసంఘ పార్టీ వ్యవస్థాపకుడు బిజెపి పార్టీ సిద్ధాంత కర్త మానవతావాది అంత్యోదయ మార్గదర్శకుడు ఆర్ఎస్ఎస్ జీవిత ప్రచార్, రచయిత, జర్నలిస్ట్ శ్రీదీన్ దయాళ్ ఉపాధ్యాయ 108వ జయంతిని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జయంతిని పురస్కరించుకొని బిజెపి నాయకులు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షుడు వడే అంబాజీరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింక వసుంధర, కోకన్వీనర్ శివశంకర్, సీనియర్ నాయకులు గొల్లపల్లి తిమ్మప్ప, పూజారి నాగరాజు, లాయర్ తిప్పారెడ్డి, నమస్కారం శివ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలుకి ఆర్థిక సాయం...

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నగదడు అందజేస్తున్న దృశ్యం

మండలపరిధిలోని బోరంపల్లికి చెందిన పద్మక్క భర్తతో కలిసి మూడు రోజుల కిందట వ్యవసాయ తోటలో పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా ఆదుపు తప్పి కంద పడ్డారు తీవ్రంగా గాయపడిన పద్మక్క అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్పందించారు. తన వంతుగా రూ.25వేలు నగదును నాయకులచే అందజేసి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంజినేయులు, నాయకులకు మల్లికార్జున, రంగారెడ్డి, మీసేవ బాబు, గంగిరెడ్డి, నాగేష్ పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తిని నివాళులు అర్పించిన కాలవ

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



మృతునికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కాలవ

మండల పరిధిలోని తాళ్ళకెర పంచాయితీలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన నాగరాజు మంగళవారం రాత్రి రాయదుర్గం పట్టణ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో నాగరాజు బౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు



చెకుముకి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:

చెకుముకి సైన్స్ సంబరాల్లో బాగంగా 2024సంవత్సరం గాను పాఠశాల స్థాయి పోటీల్లో బుధవారం ఆయా పాఠశాల ప్రదానోపాదానయుల సమక్షంలో సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలలో చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్. సిద్దాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీశంకర్ మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా జిల్లా జన విజ్ఞాన వేదిక వారు విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందింప చేయడానికి, పిల్లల్లో సృజనాత్మక విలువలు, నైపుణ్యాలు పెంపొందించడానికి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులు వారి ప్రతిభను నిరూపించుకోవడానికి ఈ చెకుముకి పరీక్ష ఎంతగానో తోర్పాటు అందిస్తుందని, భహులైచ్ఛిక ప్రశ్నల ద్వారా విద్యార్థుల్లో అవగాహన సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలో ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులను అక్టోబర్ 1వ తేదీన జరిగే మండల స్థాయి చెకుముకి పరీక్షకు పంపడం జరుగుతుందని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.సిద్దాపురం నుండి స్వాతి, హేమావతి, తిప్పేరుద్రనాయక్, మండల స్థాయికి ఎంపికైటన్లు ఆయన పేర్కొన్నారు. జడ్పిహెచ్ఎస్ డి.హీరేహాళ్ ఉన్నత పాఠశాల నుండి తరగతికి ఒక్కరు చొప్పున ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామాంజినమ్మ తెలిపారు. అలాగే జెడ్పిహెచ్ఎస్ పులకుర్తి పాఠశాల నుండి ప్రీతి, తనుశ్రీ, అజయ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడినహళ్లి పాఠశాల నుండి కళ్యాణి, శంకర్, కేశవమూర్తి ఎంపికైటనున్ల ప్రదానోపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు. కేజీబీవి పాఠశాల నుండి అంబిక, సాక్షిప్రియ, అమూల్య, మండల స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.శిల్ప తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నుండి గంగశ్రీ, అంకిత, బంధన ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శజిత పేర్కొన్నారు. వచ్చే నెల1వతేదీన వీరందరికి మండల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నిర్వహించినట్లు జన విజ్ఞాన వేదిక తాలుకా నాయకులు జగదీష్, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ పర్యావేక్షణలో యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.మోహన్‌బాబు, జి. రామాంజజినేయులు పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిపారు.

## నేడు రాయదుర్గంకు విచ్చేయనున్న మంత్రి

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



మంత్రి సవితమ్మ

నేడు రాయదుర్గం నియోజకవర్గం పర్యవేక్షణకు బిసిసంక్షేమ మరియు చేనేత జౌళిశాఖ మంత్రి సవితమ్మ వస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సమాచారం అందించారు. గురువారం ఉదయం 11.30గంటలకు రాయదుర్గం మండలంలోని 74ఉడేగోళం టైక్స్‌టైల్ పార్కును సందర్శించి, మధ్యాహ్నం 12గంటలకు గుమ్మగట్ట మండలంలోని గోనబావి గ్రామ సమీపంలో అర్ధాంతరంగా ఆగిపోయిన బిసి బాలికల వసతి గృహాన్ని సందర్శిస్తారు. అనంతరం మధ్యాహ్నం 4గంటలకు కణేకల్లు మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన ప్రజావేదికలో పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

## నేడు మంత్రి, ఎమ్మెల్యే మండలానికి రాక

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:

నేడు(గురువారం) రాష్ట్ర బిసి సంక్షేమ మరియు చేనేత జౌళిశాఖ మంనరతి సవిత మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గుమ్మఘట్ట మండల కేంద్రంతో పాటు మండలంలోని గోనబావి గ్రామంలో అర్ధాంతరంగా ఆగిపోయిన బిసి బాలికల వసతిగృహాన్ని గురువవారం మధ్యాహ్నం 12గంటలకు సందర్శిస్తున్నట్లు తెదపామండలకన్వీనర్ కురుబగిరిమల్లప్ప బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు,అనుబంధవిభాగాల సభ్యులుపాల్గొనాలని ఆయనవిజ్ఞప్తి చేశారు.

## ట్యాక్సీ డ్రైవర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



ఎన్నికైన డ్రైవర్ల సంఘం సభ్యులు

పట్టణంలో ఉన్న ట్యాక్సీ డ్రైవర్స్ నూతన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ను బుధవారం ఎన్నుకున్నారు. మండలంలోని 74 ఉడేగోళం సమీపంలో ఉన్న మధ్యాహన్నేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నూతన కమిటి ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా కసందుల రామాంజినేయులు, ఉపాధ్యక్షులుగా బాషా, కోశాధికారిగా కిరణ్, సెక్రెటరీగా పరమేష్, జాయింట్ సెక్రెటరీగా రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామాంజినేయులు మాట్లాడుతూ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని, వారి సంక్షేమానికి పాటుపడుతామని, అలాగే డ్రైవర్లు అందరికి సభ్యత్వం కల్పించి ప్రతిఒక్కరికి ఐడికార్డులు జారీ చేస్తామని, డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామన్నారు. ఆపదలో ఉన్న డ్రైవర్లను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు ఏకాంత, ఆవిష్, తిప్పేస్వామి, వెంకటేశు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్‌తో విద్యుత్ అధికారులు

### పుట్టపర్తిలో మెట్టమెదటి స్మార్ట్ మీటర్ ప్రారంభం

పుట్టపర్తి టౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో విప్లవాత్మకంగా తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్ వినియోగంలో భాగంగా పుట్టపర్తిలో హనుమన్ సర్కిల్‌లో మొదటి స్మార్ట్ మీటర్‌ను బుధవారం హనుమన్ సర్కిల్ల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎలక్రికల్ ఏఈనారాయనమ్మ, మున్సిపల్ కమీషనర్ ప్రహ్లద పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. దశల వారిగా పూర్తి స్థాయిలో విటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్‌మీటర్ జెఈ అనిల్ కుమార్, లైన్ ఇన్సెక్టర్లు రాంబోజి నాయక్, భాష, లైన్ మెన్లు గోపాల్ నాయక్, శ్రీరామ్‌నాయక్, రామాంజినాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండూరులో పొలంపిలుస్తోంది కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

లేపాక్షి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లేపాక్షి మండలంలోని కొండూరు గ్రామంలో సర్పంచు సిద్ధు అధ్వర్యంలో నిర్వహించారు. రైతుసేవాకేంద్రం-3 పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంత మండల వ్యవసాయాధికారి శ్రీలత, సిరికల్చర్ ఆఫీసర్ మోహన్‌నాయక్ మాట్లాడుతూ వ్యవసాయశాఖ, పట్టుశాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులను ఉపయోగించి నాణ్యమైన అధిక దిగుబడి సాధించాలని రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, కొండూరు రైతులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు నెయ్యిలో రూ.7 వేల కోట్ల కమీషన్ల దందా

### -నెయ్యి నాణ్యతను నిరూపిస్తే రూ.5 కోట్ల నజరానా

### -మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా



మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

కోట్లాది మంది భక్తుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదానికి వినియోగించిన కల్తీ నెయ్యి వల్ల ఏటా 1500 కోట్ల రూపాయల చొప్పున 7 వేల కోట్ల రూపాయల కమీషన్ల రూపంలో అవినీతి జరిగిందని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా మండిపడ్డారు. లడ్డుకు వినియోగించిన నెయ్యిలో నాణ్యత వుందని నిరూపించిన పక్షంలో ప్రజలతో విరాళాలు సేకరించైనా సరే 5 కోట్ల రూపాయల నజరానా అందిస్తానని ఆయన సవాల్ విసిరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిలో 350 రూపాయల చొప్పున నాణ్యమైన నెయ్యిని అందించామని చెబుతున్న గత పాలకులు అదేస్థాయి నెయ్యిని ప్రస్తుతం సదరు కంపెనీల ద్వారా మరో 5 ఏళ్ల పాటు పంపిణీ చేయించగలరా అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అలాంటి నాణ్యతలేని నెయ్యిని తాను కేవలం 150 రూపాయలకే షిప్పుల ద్వారా తెప్పించి సరఫరా చేయగలనన్నారు. అయితే ప్రజల విశ్వాసం భక్తికి ముడిపడివున్న లడ్డు ప్రసాదంలో వినియోగించే నెయ్యి నాణ్యతలో అత్యంత ప్రమాణాలు పాటించాల్సి వుందన్నారు. సనాతన ధర్మపరిరక్షణకై నడుం కట్టి పోరాటానికి దిగిన డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌కు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. గతంలో కేవలం బిజెపి, హిందూ సంఘాలు మాత్రమే ఉద్యమించేవని గుర్తు చేశారు. కులమతాలకు అతీతంగా శాంతియుత జీవనం కోసం ప్రతి పౌరుడు మద్దతు పలకాలని ఈ మేరకు నియోజకవర్గంలో మొదటివిడత ఒకకార్యాచరణ రూపొందించి ప్రజల్లోచైతన్యం తెస్తామన్నారు. వితండవాదంమాని జగన్, వైకాపామద్దతుదారులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సంపత్, చెన్నకేశవుడు, రామాంజిరాయల్, వెంకటేశ్వర్‌రెడ్డి, మధు, వలిసాబ్, నాగయ్యరాయల్, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, భజరంగ్‌దళ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఘటనలో ఇరువురిపై కేసు నమోదు

### - మరోమారు ఇది పునరావృతమైతే సహించం

### - జిల్లా ఎస్పి వి.రత్న

పుట్టపర్తి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త




జిల్లా ఎస్పి వి.రత్న

ధర్మవరం పట్టణంలో రెండు రోజుల క్రితం ఇరుపార్టీల మధ్య జరిగిన ఘర్షణలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పి వి.రత్న తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఎస్పి మాట్లాడుతూ, మళ్ళీ ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే పట్టణంలో పోలీసు బలగాలను ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు నిష్పక్షపాతం వ్యవహరిస్తూ చట్టం ప్రకారమే వెళ్తామని, చట్టం దృష్టిలో అందరూ సమానమే అన్నారు. ప్రజాప్రతినిధులుసైతం సమన్వయంతో వ్యవహరించాలనిఎస్‌పిసూచించారు.

## దీన్‌దయాల్ జయంతి వేడుకల్లో గోరంట్ల కాషాయదళం

గోరంట్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

మండల కేంద్రమైన గోరంట్లలోని బిజెపి కార్యాలయంలో బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో జనసంఘ్ వ్యవస్థాపకులు పండిట్‌దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పలమాలలు వేసి నివాళులు అర్పించారు. పండిట్ దీన్‌దయాల్ ఆశయాలను కొనసాగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, నాగరాజు, బాలకృష్ణ, వెంకటాచలం, షబ్బీర్, లక్ష్మీనరసు, శంకర్, గుంటిపల్లి చంద్ర, చుందూరువాండ్లపల్లి వెంకటేష్, ముంతాజ్, లక్ష్మీపతి, ఫోటో స్టూడియో హారికృష్ణ, కళ్యాణ్‌కుమార్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం బ్రహ్మోత్సవాల్లో గోరంట్ల చిన్నారుల కూచిపూడి నృత్యం

గోరంట్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



ప్రశంసాపత్రాన్ని పొందిన విద్యార్థులు

చిత్తూరు జిల్లా కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల్లో గోరంట్ల మండలానికి చెందిన చిన్నారులు కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచి ప్రశంసలు పొందారు. గోరంట్ల మండలం శశికళ కూచిపూడి నృత్యాలయంలో శిక్షణ పొందుతున్న చిన్నారులు శ్రీకన్య, కెంపుల హర్షిత, ఉజ్వల, జుహీత, పావని, తదితరులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని సాంస్కృతిక కళావేదికలో ప్రథమ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచినందుకు ఆలయ ఇఒ హరిబాబు అభినందించి ప్రశంసాపత్రాన్ని అందచేశారు. ఈకార్యక్రమంలో తల్లిదండ్రులు కెంపులనాగభూషణ, నరేష్, కులశేఖర్, స్వర్ణ, ఆంజనేయులు, కూచిపూడి నృత్యం నేర్పించే శశికళ పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర నిర్మాణానికి గ్రామీణస్థాయి నుండి ప్రజాభిప్రాయసేకరణ

### - సచివాలయాల వార్డుల్లో గ్రామసభలు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



న్యూ ఎస్‌సి కాలనీ సచివాలయంలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో కొలువుదీరిన మంచి ప్రభుత్వం వందేళ్ల స్వాతంత్రోత్సవాల సందర్భంగా స్వర్ణాంధ్ర2047 విజన్ అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర కసరత్తు చేపట్టిందని, మారుతున్న కాలాను గుణంగా ప్రజల అవసరాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధి దిశగా కీలక పాత్ర పోషించేందుకు ప్రజల బాగస్వామ్యాన్ని కోరుకుంటోందని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి అలివేలమ్మ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సచవాలయాల పరిధిలోని వార్డుల్లో గ్రామసభల నిర్వహణలో భాగంగా బుధవారం న్యూఎస్సీ కాలనిలోని సచివాలయ పరిధిలో గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వార్డులోని సచివాలయ అధికారులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికరహిత రాష్ట్రంగా,, సామాజిక సమగ్రాభివృద్ధి, వాతావరుణ సమతుల్యం సాధన, అరోగ్యకరమైన నైపుణ్యాయుతమైన, విశ్వవ్యాప్త ఉద్యోగం చేయగలిన పౌరులతో ముందుకు సాగిపోయేలా నిర్వహణ, అర్థికాభివృద్ధిని 15శాతం సాధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇందులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేసి, ప్రజాభిప్రాయాన్ని కూడా గ్రామస్థాయి నుండి సేకరించి రాష్ట్ర పునర్నిమాణం చేయనున్నట్లు తెలిపారు. ప్రధానంగా విద్య, నైపుణ్యం, అరోగ్యం, సామాజిక సంక్షేమం, మౌళిక సదుపాయాలు, అత్యాధునిక తయారీరంగం, నాలెడ్జ్ ఎకానమి, పునరుత్పాదక ఇంధనం, పర్యాటకం, సాంప్రదాయ వైద్యం లాంటి అనేక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రభుత ం పనిచేస్తోందని, ఇందుకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. అనంతరం సచివాలయ పరిధిలోని ఇంటింటికీ మంచి ప్రభుత్వం స్కిక్కర్లు అతికించడంతో పాటు స్వర్ణాంధ్ర దార్శనిక పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ మనోజ్‌కుమార్, జయరాములు, గంగమ్మ, శ్రీనివాసులు, మాబూ, పెద్దన్న, ప్రసాద్, నరేష్, చంద్రన్న, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



ఎంపికైన విద్యార్థులు

కంబదూరు మండల పరిధిలోని నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మడల స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా ముగిసాయని మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఓబులేషు బుధవారం తెలిపారు. మండల వ్యాప్తంగా దాదాపు 8పాఠశాలల నుంచి 300మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా కబడ్డి, కోకో, వాలీబాల్, బ్యాట్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండల స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. అమ్మాయిలు కోకో విభాగంలో నూతిమడుగు ఉన్నత పాఠశాల, కబడ్డిలో కంబదూరు పాఠశాల వాలీబాల్ నూతిమడుగు ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారని మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పాఠశాల పేరెంట్స్ కమిటి ఛైర్మెన్ పరమేష్, వైస్ ఛైర్మెన్ ప్రసాద్, పాఠశాల స్పాన్సర్స్ వాటర్ సుధాకర్, టీచర్ సుధాకర్, టిచర్ గురుమూర్తి, మంగళకుంట నరసింహులు, జూనియర్ అసిస్టెంట్ అనసూయ, వ్యాయామ ఉపాధ్యాయులు సంజీవ రాయుడు, వరలక్ష్మి, లలితమ్మ, శివయ్య, ప్రభాకర్, గీతాంజలి, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా అధ్యక్షుడిని కలిసిన పలువురు నాయకులు...

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



జిల్లా అధ్యక్షున్ని సన్మానిస్తున్న వైసిపి నాయకులు.

మాజీ పార్లమెంట్, శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దృశ్యాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు ఛైర్మెన్ రఘునాథ్ రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సివిల్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ ములకనూరు తిమ్మరాయుడు, సత్తిరెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వైకాపా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పాత్రికేయునిపై దాడికి పాల్పడ్డ అల్లరిమూకలపై చర్యలు తీసుకోండి

### - ఎస్‌పికి ఎపియుడబ్ల్యూజె నేతల వినతి




ఎస్‌పికి వినతిపత్రం అందిస్తున్న ఎపియుడబ్ల్యూజె నాయకులు

పుట్టపర్తి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ధర్మవరం పట్టణం లో ఓ దినపత్రిక (వార్త కాదు) చెందిన విలేకరిపై దాడికి పాల్పడ్డ అల్లరి మూక లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరు తూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యూజె) శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆధ్వర్యంలో పాత్రికేయులు ఎస్‌పికి విన్నవించారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్‌పి వి.రత్నను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పాత్రికేయులు ఓ వారధిలా పనిచేస్తుంటారని, అలాంటి పాత్రికేయులపై భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అన్నారు. తమ వృత్తిలో భాగంగానే పాత్రికేయులు పనిచేస్తారు తప్ప ఏ ఒక్కరిపట్ల వ్యక్తిగత పక్షపాతం ఉండదన్నారు. అటువంటి పాత్రికేయులను లక్ష్యంగా చేసుకొని అల్లరి మూకలు దాడి చేయడం దారుణమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎస్‌పి రత్న స్పందిస్తూ ఇప్పటికే సదరు ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయడం జరిగిందని, నిష్పక్షపాతంగా విచారణ జరిపించి నింధుతులకు శిక్షపడేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి బాబు, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు నాగరాజు, గణేష్, పాత్రికేయులు రాజేష్, సాయికృష్ణరెడ్డి, మధు, విజయ్, కేవప్ప, మురళీ, రమణ, మహేష్, సతీస్, అంజిప్రసాద్, సి.సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన స్కూల్ గేమ్స్ సెలక్షన్లు



సెలక్షన్లలో ఎంపికైన క్రీడాకారులు

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

స్కూల్ గేమ్స్ సెలక్షన్లలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ అండర్-17 బాలురు, బాలికలకు సెలక్షన్లు నిర్వహించారు. ఈ సెలక్షన్లకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి అనంతపురం జిల్లా టీం ద్వారా ఈనెల 28వ తేదీ నుండి పల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు వెళ్తారని ఎస్‌జిఎఫ్ సెక్రటరీలు బి.సుగుణమ్మ, డి.మొరార్జీ యాదవ్ తెలిపారు. సెలక్షన్ మెంబర్లు పిడిలు వేణుగోపాల్, లోకనాథ్, ప్రకాష్‌రెడ్డి, దాదా ఖలందర్ వ్యవహరించారు. ఈ సెలక్షన్లలో బాలికల విభాగంలో ప్రణతి, వర్ష, అఖిల, అక్షిత, హాసిని, శిల్పా, యామిని, స్వాతి, హర్షవల్లి, రూప, మన్విత, పూజిత, రమ్య, కె.పూజిత, భార్గవి, యశస్విని, భవ్యశ్రీ, బాలుర విభాగంలో సుధీర్, తన్విత్, ఆకాష్, వినయ్, అరవింద్, దినేష్, మోహన్, పవన్, జస్వంత్, శ్రీహరి, యశ్వంత్ కుమార్, జ్యోతిర్, ఆదిత్య, హేమంత్, నవీన్, రితిక్‌రెడ్డి, కెసి యోగేష్, టిఆర్ పునీత్ కుమార్, బి.ధనుష్ కుమార్ రాష్ట్ర స్థాయి సెలక్షన్లను ఎంపికైయ్యారని తెలిపారు.

**కల్లూరు హైస్కూల్‌లో**

గార్లదిన్నె మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో రెజ్లింగ్ అండర్-14, అండర్-17 సెలక్షన్లు నిర్వహించారు. ఎస్జీఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ ఎల్.నాగరాజు, జిల్లా కోచ్ రాఘవేంద్ర, రాం ప్రసాద్, ఆదినారాయణరెడ్డి, సీనియర్ టీచర్ కె.కులశేఖర్‌రెడ్డి, పీఈటీలు మల్లికార్జున, నరసింహులు సమక్షంలో సెలక్షన్లు నిర్వహించారు. ఇందులో ఎంపికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## కందుకూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



కందుకూరులో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేస్తున్న కార్యదర్శి నరసింహరెడ్డి,సచివాలయ ఉద్యోగులు.

**అనంతపురం రూరల్,సెప్టెంబర్25 ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామ పంచాయితీలో ఇది మంచి ప్రభుత్వం, స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమాలు బుధవారం పంచాయితీ కార్యదర్శి నరసింహరెడ్డి,సచివాలయ ఉద్యోగులతో కలసి నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను,స్టిక్కర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ గోవింద్‌నాయక్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈకేవైసి పూర్తి చేసుకోవాలి: ఏఓ శశికళ



ఉప్పరపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

**అనంతపురం రూరల్,సెప్టెంబర్25ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలంలో పంటలు సాగుచేసుకున్న ప్రతి రైతు వారి పంటలను తప్పకుండా ఈ కేవైసి,చేసుకుని పంటలను నమోదు చేసుకోవాలని ఏఓ శశికళ రైతులకు తెలిపారు. బుధవారం అనంత రూరల్ మండలం మన్నీల, ఉప్పరపల్లి పంచాయితీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఏఓ రైతులకు వేరుశెనగ,కంది పంటలలో వచ్చు చీడ పీడల నివారణకు గల సస్యారక్షణ చర్యల గురించి సలహలు,సూచనలు చేసి రైతల సందేహలను నివృత్తి చేశారు. అనంతరం వారు మట్టి పరీక్ష ఫలితాల కార్డులు,కౌలు రైతు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సావిత్రీ శ్రీనివాసులు,త్రీలోక్ నాథ్,ఎంపిటిసి లక్ష్మిదేవి,పంచాయితీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్,ఏఈఓ మురళికృష్ణ,సిరికల్చర్ అధికారి ఓబులేసు, విహెచ్ఏలు విజయభాస్కర్,లక్ష్మిదేవి,రైతులు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వెయ్యండి



పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న అదికారులు రైతులు

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వేయాలని శాస్త్రవేత్త కవిత అన్నారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి, బొమ్మలాటపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశం సర్పంచులు మల్లికార్జున,సుదాఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్బంగ వారు మాట్లడుతూ రైతులందరు భూసార పరీక్షలు చేసుకోవాలని వేరుశనగ,వరి తదితిర పంటలకు ఒక అడుగు నాలుగు ప్రాంతములలో అర కేజి మట్టిని అదే విధంగా పండ్లతోటలకు ప్రతి అడుగుకు ఒక శాంపిల్ 6 అడుగుల వరకు తీయవలేను,మట్టిని పరీక్షించిన తరువాత రిపోర్ట్‌కు అనుగుణంగా ఎరువులు వెయ్యాలన్నారు. ఉద్యాన రైతులు పారం పాండ్‌లను సద్వినియోగం చేసుకోవాలని హార్టికల్చర్ అదికారి శైలజ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, పట్టు పరిశ్రమల శాఖ అదికారి ఓబులరెడ్డి,ప్రకృతి వ్యవసాయం ప్రతినిధులు ఉమాశంకర్, పెద్దన్న, నారాయణరెడ్డి,గ్రామ ఉద్యాన సహాయకులు నవ్య, అయిషా, సాయి, గ్రామ రైతులు మల్లికార్జునరెడ్డి,కుళ్ళాయిరెడ్డి,శివారెడ్డి తదితిరులు పాల్గొన్నారు.

## రైతు సూర్యనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్...



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం బ్యూరో, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

ఈ సందర్బంగా ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు జిల్లా ప్రదాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సూర్యనారాయణ చనిపోవడానికి కారణమైన బూదేడు గ్రామ వీఆర్వోను సస్పెండ్ చేసి రైతుకు న్యాయం చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది, రైతు తన భూమికి సంభందించిన పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటు ఆరోపిస్తూ సోమవారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లో రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. తీవ్ర అపస్మారక స్థితిలోకి వెళ్లిన రైతు మంగళవారం ఉదయం అనంతపురం ప్రభుత్వ సార్వజన అస్పత్రిలో మృతి చెందాడు. బాదిత కుటుంబ సభ్యులు గార్లదిన్నె మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన రైతు సూర్యనారాయణకు బుదేడు వద్ద 1.54 ఎకరాల వ్యవసాయ భుమి ఉంది. ఈ భుమికి సంభందించి తనకు పట్టాదారు పాస్‌బుక్ మంజూరు చేయాలని పలుమార్లు రైతు మండల, జిల్లా రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్ళినా ఎవరూ పట్టించుకోలేదు. ఇదే సమస్యపై సోమవారం నాడు కలెక్టరేట్ లో అర్జీ ఇచ్చేందుకు రైతు సూర్యనారాయణ అనంతపురం కలెక్టరేట్ వద్దకు వచ్చాడు. అక్కడ కూడా తనకు న్యాయం జరగదన్న మనస్థాపనతో కలెక్టర్ కార్యాలయంలోనే ఆయన పురుగుల మందు తాగాడు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మంగళవానం రైతు మరణించాడు. రైతు సూర్యనారాయణ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించి రైతు కుటుంబాన్ని ఆదేకోవాలి పట్టాదారు పాసు పుస్తకం సమస్యను వెంటనే పరిష్కరించి ప్రభుత్వం రైతు కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి జిల్లాలో వేలాది మందు రైతులు భూ సమస్యలపై అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం చేయకుండా కొంతమంది రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల జోక్యంతో నిర్లక్ష్యం చేస్తున్నారు కావున ఇప్పటికైనా ప్రభుత్వం రెవెన్యూ సదస్సు జరిపి భూ సమస్యలు పరిష్కారం చేసి రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

## పండిట్‌దీన్‌దయాల్ ఉపాధ్యాయకు నివాళులు

**యాడికి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



దీన్‌దయాల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో బుధవారం తాడిపత్రి అసెంబ్లీ కో కన్వీనర్ పొట్టే గంగాధర్ ఆధ్వర్యంలో భారతీయజనతాపార్టీ మాజీ అధ్యక్షులు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ఆయన విశ్వ మానవాళిని దృష్టిలో వుంచుకుని ఏకాత్మకత, మానవతావాదంతో మెలగాలని వ్యక్తి గుణం గొప్పదైతే సమాజం అభివృద్ధి బాటపడుతుందని దేశ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఓబిసి కార్యదర్శి తలారి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రఘు వీరాచారి, వద్ది రాజశేఖర్, జయరాముడు, ఎస్‌సి మోర్చా అధ్యక్షులు వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సుభాష్‌చంద్రబోస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన కమిటీ చైర్మన్‌గా కౌన్సిలర్ మల్లికార్జున



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

బాల్య వివాహాల నిర్మూలన కమిటీ చైర్మన్‌గా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జునను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా తాడిపత్రి పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్‌లో బాల్య వివాహాల నిర్మూలన గురించి కౌన్సిలర్ మల్లికార్జున ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్‌దయాల్ జయంతి వేడుకలు

**ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి వేడుకలను మండల బిజెపి అధ్యక్షుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానిక పూలమాలలు వేశారు. అనంతరం పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా రంగారెడ్డి మాట్లాడుతూ... పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తరప్రదేశ్‌లోని మదుర సమీపంలోని చంద్రబాన్ గ్రామంలో జన్మించారన్నారు. ఘర్షణ పూరితమైన జీవితంలో ధైర్యం, నిగ్రహం, నిష్ట వంటి పరీక్షలను ఎదుర్కొన్నప్పుడు నిజమైన ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఆయన జీవన ప్రస్థానంలోకి వెళితే తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గానిక్ ఫార్మింగ్ కన్వీనర్ శరత్, జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ హరిక్రిష్ణ, ఆశ్వర్థప్ప, జిల్లా యూత్ సెక్రటరీ నరేష్‌బాబు, సీనియర్ నాయకులు సురేష్, వీర, నీలకంఠరెడ్డి, రాజశేఖర్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



దీన్‌దాయల్‌కు నివాళులు అరిప్పస్తున్న బిజెపి నాయకులు

## ధ్వంసమైన కల్వర్టను త్వరతగతినా నిర్మిస్తాం

**పామిడి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

ధ్వంసమైన పెద్దకాలువ కల్వర్టును త్వరతగతినా నిర్మిస్తామని టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ పేర్కొన్నారు. స్థానిక మడికట్ల ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ధ్వంసమైన పెద్దకాలువ కల్వర్టును బుధవారం సంబందిత అధికారులతో కలిసి టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ పరిశీలించారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన తనయుడు పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో ప్రజలకు వాహన దారులకు ఇబ్బందికంగా మారిన పెద్దకాలువ కల్వర్లును త్వరతగతిని నిర్మాస్తామని ఆర్.ఆర్.రమేష్ వెల్లడించారు.



ధ్వంసమైన కల్వర్టును పరిశీలిస్తున్న దృశ్యం

## అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం సబబుకాదు

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న నగర పాలకసంస్థ మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం నగరపాలక సంస్థలో కోటి 20 లక్షలు అవినీతి జరిగిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సబబుకాదని నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్‌వసీం ఖండించారు. బుధవారం నగరపాలక సంస్థ మేయర్ చాంబర్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై పలు అంశాలను ఆయన సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. నగరపాలక సంస్థలో అవినీతి జరిగి వుంటే ఆధారాలు బయట పెట్టాలన్నారు. గత ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసి ప్రత్యేక నిధులు తెచ్చి నాణ్యమైన రోడ్లు, వాటికి అనుగుణంగా ఫ్లైఓవర్ బ్రిడ్జిలను కట్టి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మీరు కూడా అనంతపురం నగరానికి మంచి నిధులు తెప్పించి అభివృద్ధి చేస్తే సంతోషిస్తామన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వుంది కావునా అనంతపురం నగరానికి ఎంతో కృషి చేసి అభివృద్ధి చేయాలన్నారు. అలా కాకుండా ఇలాంటి ఆరోపణలు చేయడం ప్రతిసారి మంచిది కాదని ఆయన తెలియచేశారు. ఇప్పటికైనా మీరు అభివృద్ధి వైపు దృష్టి సారిస్తే మేము కూడా మీతో పని చేయడానికి సిద్ధంగా వున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పలువురు కార్పోరేటర్లు పాల్గొన్నారు.

## అర్బన్ లింక్‌రోడ్డు పనులపై ప్రత్యేక దృష్టి

- జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



పనులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

అనంతపురం నగరంలోని ఎన్‌హెచ్, 42 అర్బన్ లింకు రోడ్డు పనులు త్వరగా చేపట్టేలా ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఎన్‌హెచ్ 42 లింక్‌రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ రోడ్డుకు సంబంధించి నమాజ్‌కట్ట, మసీద్, నితిన్ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో ఎంత మేరకు భూసేకరణకు భూములు వెళుతున్నాయో రోడ్డు అలైన్మెంట్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, మున్సిపల్ కమీషనర్ నాగరాజు, తహశీల్దార్ హరికుమార్, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్‌పితో జిల్లా ప్రైవేటు స్కూల్స్ సంఘం నేతలు భేటీ

- విద్యార్థి, కుల సంఘాల పేరుతో బెదిరిస్తున్నారని వెల్లడి
- విచారిస్తామని ఎస్‌పి హామీ

**అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా ప్రైవేటు పాఠశాలల సంఘం నాయకులు జిల్లా ఎస్‌పి జగదీష్‌ను బుధవారం కలిసి విద్యార్థి, కుల సంఘాల ముసుగులో కొంత మంది యువకులు చేస్తున్న దందాల గురించి వివరించి వీరిపై చర్యలు తీసుకుని అరికట్టాలని వినతిపత్రం అందచేశారు. వివరాలు ఇలా వున్నాయి. గత కొన్ని నెలలుగా ఎన్నడూ లేని విధంగా వివిధ విద్యార్థి, కుల సంఘాల పేరుతో కొంత మంది యువకులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి బెదిరించి వారిని భయభ్రాంతులకు గురి చేసి చందాల రూపంలో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, ఇలా ఇవ్వని పక్షంలో జిల్లా కలెక్టర్, డిఇఒలకు మీ పాఠశాలలో వసతులు సరిగా లేవని ఫిర్యాదు చేస్తామని మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గతంలో ఇలాంటి బోగస్ విద్యార్థి సంఘాల ముసుగులో వసూళ్లకు పాల్పడుతున్న వారిపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పుడు వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత ఐదు నెలలుగా తిరిగి ఈ కార్యకలాపాలు మొదలు పట్టారని వీటి వల్ల చిన్నపాటి విద్యాసంస్థలు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు ఎస్‌పికి తెలియచేశారు. సానుకూలంగా స్పందించిన ఎస్‌పి వారిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వారు తెలిపారు. వెంటనే స్పందించిన ఎస్‌పికి వారు సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, సిఆర్ఓ రవిచంద్రారెడ్డి, నగర అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బైకు దొంగలు అరెస్ట్

- 8 ద్విచక్రవాహనాలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

ద్విచక్రవాహనాలను దొంగలించిన కేసులో ఇరువురు దొంగలను మంగళవారం అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి రామకృష్ణుడు తెలిపారు. స్థానిక రూరల్ పోలీసుస్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ వెంకటాంపల్లి గ్రామం పొలం వద్ద వెంకటప్రసాద్ అనే వ్యక్తికి చెందిన బైకును నాగరాజు అనే వ్యక్తి దొండలిస్తుండగా బైకు యజమాని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి నాగరాజు, వెంకటేశ్వర్ అనే బైకు దొంగలను అదుపులోకి తీసుకుని వారిని విచారించి వారి వద్ద నుండి 8 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు.

## స్కూటర్ ఢీ కొని వ్యక్తికి గాయాలు

**ముదిగుబ్బ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



గాయపడిన వ్యక్తి

మండల కేంద్రమైన ముదిగుబ్బ బస్టాండ్ కూడలిలోని జాతీయ రహదారిపై పులివెందుల మండం మాల్యాల గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు దాటుతున్న సమయంలో అతివేగంతో వచ్చిన స్కూటరిస్టు అతన్ని ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడి కుడికాలు విరిగి ఎముక బయటకు వచ్చింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించి 108 ద్వారా బాధితున్ని బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. సంఘటన జరిగిన విషయాన్ని బాధిత కుటుంబానికి తెలియచేసినట్లు పోలీసులు తెలిపారు. స్కూటరిస్టుపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు మాస్టర్ వీవర్స్‌తో సమావేశం

**యాడికి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

చేనేత కార్మికుల సమస్యలపై గత సోమవారం జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ మామిళ్ల నారాయణస్వామి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి స్పందించారు. గురువారం ఉదయం 11 గంటలకు మాస్టర్ వీవర్స్‌తో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని మాస్టర్ వీవర్స్‌కు తెలియచేయాని తహశీల్దార్ పేర్కొన్నారు. సమావేశం ఏర్పాటు చేస్తుండడం పట్ల జాతీయ చేనేత ఐక్యవేదిక ద్వారా తహశీల్దార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఉపాద్యాయులు

**తనకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎంఆర్‌సి కార్యాలయంలో బుధవారం కదిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు ఉపాధ్యాయ సంఘాలు ఘన సన్మానం చేశారు. ఈ సందర్బంగా సదుము ప్రధానోపాధ్యాయుడు మురళీస్వామి మట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో ఆయన వెంటనే స్పందించి తనకల్లు ఉర్దూ స్కూల్‌కు రూ.50వేలు, గేమేనాయక తాండాకు స్కూల్‌కు రూ.2లక్షలు అందచేయాలని వెంటనే స్పందించి తప్పకుండా చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లలితమ్మ, కళ్యాణి, ఉపాధ్యాయులు శివశంకర్, రామచంద్ర, సిద్దారెడ్డి, సంతోష్, జానకి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



చిత్రపటానికి పూలమాల వేస్తున్న మండల బిసి సంఘం అధ్యక్షులు మల్లికార్జున

**తనకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

తనకల్లు మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద బుధవారం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పి. మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాచు. ఈ సందర్బంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపాలయ్య మాట్లాడుతూ తెలంగాణ రజాకారుల మీద తిరగబడి పోరాటం చేసి తన సత్తా చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని మండల కేంద్రంలో జరుపుకోవడం ఆనందాన్నిస్తోందని, అటువంటి ఉద్యమకారుల చరిత్ర భావితరాలకు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉంగుందని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఒకటి కావాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెం అశోక్, మాజీ ఎంపీటీసీ మహబూబ్ బాషా, ఎస్సీ సెల్ చిన్నప్ప, రైతు సంఘం రమణ, పులి మహేష్, ఓబులేషు, బ్యాంకు రెడ్డప్ప, నరేంద్ర, జానకిరామ్, రాముడు, నారాయణ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు దారి కల్పించండి



ముళ్లపొదల మధ్య వెళుతున్న గ్రామస్తులు

**అమడగూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో స్మశానవాటికకు దారి కల్పించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి ఉత్తరభాగాన కిలో మీటర్ దూరంలో వున్న చెరువు సమీపంలో వందల సంవత్సరాల క్రితం స్మశానవాటికను ఉయోగించుకుంటున్నామని మృతి చెందిన వారిని స్మశానవాటికకు తీసుకెళ్లడానికి సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామానికి కూడా స్మశానవాటికు స్థలం లేక చనిపోయిన వారిని గతంలో అంతిమసంస్కారాలు చేసిన వారిపై వుంచి అంత్యక్రియలు జరుపుతున్నామని మృతి చెందిన వారిని పూడ్చేందుకు గుంతలు తీసే వారు చూసే వారికి చాలాబాధగా వుంటుందని మండల రెవెన్యూ అధికారులకు స్మశానానికి నాలుగు ఎకరాల స్థలం కేటాయించాలని రహదారిని కల్పించాలని గ్రామస్తులు కోరారు.

## ఘనంగా పండిట్ దీన్‌దయాల్ 108వ జయంతి



జయంతి వేడుకలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

**ముదిగుబ్బ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

పండిట్ దీన్‌దయాల్ 108వ జయంతి వేడుకలకు బిజెపి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా మండల కేంద్రమైన ముదిగుబ్బ బస్‌షెల్టర్‌లో పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా బిజెపి మండల కన్వీనర్ సోముల ప్రకాష్ మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ ఏకాత్మ మానవతా సిద్ధాంత కర్త, అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, భారతీయ జన్‌సంఘ్, బిజెపి మూలపురుషుడు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ అని పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన బోధించిన సిద్ధాంతాలను అనుసరిస్తూ అకుంటిత కార్యదక్షత, దేశభక్తి నుండి స్పూర్తి పొందుతూ నేటికి ఆయనను ప్రతి ఒక్కరు గుర్తించుకుని ఈ విధంగా కార్యక్రమాలు చేయడం సంతోషంగా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేష్, జనగాని నాగభూషణ, ఫణీంద్రగౌడ్, గోనుగుంట్ల సూరి, కిషోర్‌నాయక్, సంజీవరెడ్డి, ఇందుకూరు బాబు, కొండేటి చంద్ర, అనీఫ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 27వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

పట్టణంలోని 27వవార్డులో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ఏర్పడి వంద రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చామని చెప్పుకుంటూ ప్రజల వద్దకు వెళ్లి వివరించడం జరిగిందన్నారు. ఫించన్ పెంపు, ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ రద్దు, నిరుద్యోగులకు డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల, పేదలకు ఆకలి తీర్చేందుకు 5 రూపాయలకే అన్న క్యాంటీన్లను ప్రారంభించడం, తదితర వాటి గురించి వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సరస్వతి, కౌన్సిలర్లు, ఆర్‌పిలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం మాజీ ఎమ్మెల్యేపై దాడి, అక్రమ కేసులు అమానుషం

**- దౌర్జన్యాలు, కక్ష సాధింపులతో లబ్ధిపొందాలనుకోవడం మూర్ఖత్వం**

**- ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి**



విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై దాడి, అక్రమ కేసులు బనాయించడం అమానుషమని ఎమ్మెల్సీ,శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తెలుగుదేశం కార్యకర్తలు దాడిచేసి అక్రమ కేసులు బనాయించగా సబ్ జైలులో ఉన్నవారిని పరామర్శించడానికి వెంకట్రామిరెడ్డి వెళ్లగా అదే అదునుగా చేసుకొని ఆయనపై దాడికి యత్నించడం, విధ్వంసానికి పాల్పడటం శోచనీయమన్నారు. పోలీసులు ఈ విషయమై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. మనిషి స్వేచ్ఛగా జీవించే హక్కును కూడా దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న విధ్వంసక చర్యలను ఖండిస్తున్నామన్నారు. తాను ఐదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని ఏనాడూ ఇలాంటి కవ్వింపులు, కక్ష సాధింపులు చూడలేదన్నారు. ప్రజాస్వామ్యంలో వీటికి తావుఉండకూడదన్నారు. వీలైతే ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మంచి చేయాలిగాని ప్రతిపక్ష పార్టీల నాయకులపై దాడులకు పాల్పడటం, అక్రమ కేసులు పెట్టి వేదించడం సబబు కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని నిత్యం ప్రజల్లోనే ఉన్నారని అలాంటి వ్యక్తి జైల్లో ఉన్న తన పార్టీ కార్యకర్తలను పరామర్శించే హక్కు కూడా లేకుండా చేయడం దారుణమన్నారు. కూటమి కార్యకర్తలే దాడులు చేసి వైఎస్సార్‌సీపీపై అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదన్నారు. 100 రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం విధ్వంసం సృష్టిస్తోందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. రాజకీయ విద్వేషాలకు హింసా మార్గాన్ని ఎంచుకోవడం దురదృష్టకమన్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఇలాంటి పునరావృతం అయితే ప్రజల్లో ప్రభుత్వంపై తిరుబాటు వస్తుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించాలని దాన్ని పక్కనబెట్టి దౌర్జన్యాలు, దాడులు, అక్రమ కేసులతోనే కాలం వెల్లబుచ్చుతున్నారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి విమర్శించారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ ఎం.వి.రమణయాదవ్, విడపనకల్లు మాజీ ఎంపీపీ రమణారెడ్డి, జె.రాంపురం సర్పంచ్ తిరుపాల్ యాదవ్, నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, నెరమెట్ల తిప్పారెడ్డి, జయేంద్రరెడ్డి, శంకర్‌రెడ్డి, ఆమిద్యాల చెన్నబసన్నగౌడ్, శివలింగ, దుద్దేకుంట సూరి, పాల్తూరు మహాలింగ, రామచంద్ర, లాలెప్ప, గురుస్వామి, కేశన్న, ముష్టూరు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకపోతే ఉద్యమానికి శ్రీకారం చుడతాం

**సిపిఐ పార్టీ పునాదులు పటిష్టంగా వేద్దాం జిల్లా కార్యదర్శి జాఫర్**



సమావేశంలో మాట్లడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 25 ప్రబాతవార్త

కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తిచేసుకొని గ్రామాల్లో స్టిక్కర్లు అంటిస్తూ ఇది మంచి ప్రభుత్వంని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప ప్రజలకిచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చిన పాపాన పోలేదు,హామీలు అమలు చేయకపోతే ఉద్యమానికి శ్రీకారం చుడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి కళ్యాణమండపంలో శింగనమల నియోజకవర్గం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయనతోపాటు జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి,చిరుతల మల్లికార్జున,నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణ స్వామి, హాజరైనారు.ఈ సమావేశం డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు బండారు రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని పటిష్టత కోసం అన్ని మండలాల్లో శాఖల సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో పల్లెనిద్రలు చేయాలన్నారు.తిరుపతి లడ్డు కల్తీ అయిందని దేవుణ్ణి బజారుకీడ్చి రాజకీయం చేస్తున్నారని కల్తీ లడ్డు తిని ఎంతమంది మరణించారో తేల్చాలన్నారు.దేశానికి వెన్నెముకైయినటువంటి రైతులు కల్తీ విత్తనాలతో పంటలు పండక ఆకలి చావులతో అప్పులు తీర్చలేని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడితే ప్రభుత్వనికి చీమకుట్టి నంతైనా లేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు సూపర్‌సిక్స్ పథకాలను అందిస్తామని వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత ఖజానా ఖాళీ అంటే ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే నిలదీయాల్సిన బాద్యత కమ్యూనిస్టుల పై ఉందన్నారు.వక్స్ బోర్డుకు ఒకలక్ష ఇరవైవేల కోట్లు రూపాయలు కలిగిన ఆస్తులు ఉన్నాయని వాటిని కాపాడుకోవాల్సి బాధ్యత వక్స్ బోర్డు పై ఉందని కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా చట్టాలను తెచ్చి చట్టసవరణచేసి ఆస్తులను నారుగార్చేవిధంగా చేస్తున్నారని మండిపడ్డారు.అనంతరం సహాయ కార్యదర్శి నారాయణస్వామి మాట్లడుతూ దేశంలో 40కోట్ల మంది జనాభ ఉంటే అందులో అన్ని వర్గాలు,కులాలు,మతాలు కలిసి ఉన్నారని రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికందాలని సూసించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్పయాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు బండి రామక్రిష్ణ,మండల కార్యదర్శులు పెద్దయ్య,సమితి సభ్యులు రామాంజినేయులు, చేతివృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి హరికృష్ణ,నార్పల మండల కార్యదర్శిగంగాదర్,బుక్కరాయసముద్రం సహాయ కార్యదర్శి తిరుపతయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కార్యదర్శి శ్రీనివాసులు, మధు, వెంకటరాముడు, నియోజకవర్గం మహిళా సమాఖ్య కార్యదర్శి లక్ష్మిదేవి,తిరుపతయ్య, సద్దాం, ఆనందుకుమార్, శివారెడ్డి, లలితమ్మ, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వెనుకబడిన రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తోంది..!

**- కడప జిల్లా కొప్పర్తికు మంజూరైన ఎంఎస్ఎంఈ టెక్నాలజీను అమరావతికి తరలించారు**

**- విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అత్యంత వెనుకబడిన రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మధ్యాన్నం పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరులసమావేశంలో ఆయనమాట్లాడారు.రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేంద్రంతో మాట్లాడి రాయలసీమలోని కర్నూల్‌లో లా వర్సిటీను, వైఎస్సార్ కడప జిల్లాలోని కొప్పర్తిలో ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేయిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంఎస్ఎంఈను అమరావతికు తరలించారన్నారు. వెనుకబడిన ప్రాంతానికి మంజూరైన వాటిని అమరావతికి తరలిస్తుండటంతోనే కూటమి ప్రభుత్వానికి వెనుకబడిన రాయలసీమ అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధిఏంటో స్పష్టమౌతోందన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని పేద, సామాన్యులకు దూరం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి జిల్లాకు ఒకటి చొప్పున వైద్య కళాశాలలను తీసుకొస్తే కూటమి ప్రభుత్వం ఉన్న కళాశాలలను కూడా తాము నిర్వహించలేమని ప్రైవేటుకు అప్పగించే కుట్ర చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్ల భవిష్యత్తులో పేద, సామాన్య, మధ్యతరగతి వారికి విద్య, వైద్య అందని ద్రాక్షలా మారుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యను కూటమి ప్రభుత్వం రద్దు చేస్తోందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం 100 రోజుల్లోనే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి 2 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇది మంచి ప్రభుత్వం అంటూ ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అతికించుకోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం ప్రైవేటీకరణపై విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు మేలుకోకపోతే భవిష్యత్తు దారుణంగా ఉంటుందని వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.రమణ, యం.అశోక్‌కుమార్, సి.పి.వీరన్న, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసే కాలం ముందుంది - పల్లె సింధూరరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసే కాలం ముందుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం వంద రోజుల్లో జరిగిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పల్లె సింధూరరెడ్డి పాల్గొన్నారు.బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో వంద రోజులు పూర్తి చేసుకున్న తరుణంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి,జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్.తహసిల్దార్ అనుపమ,జగరాజుపల్లి సర్పంచ్ లక్ష్మిదేవి,కప్పలబండ ఎంపిటిసి మధురిమ,మండల కన్వీనర్ విజయ్‌కుమార్,పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వంలో వందరోజుల పాలనలో చేసిన అభివృద్ధి,సంక్షేమం గురించి వివరించారు.ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలన్నింటిని నిరుత్సాహ పడరాదని,రైతులు,వ్యవసాయాన్ని ఒక పండుగలా చేసే కాలం ముందు ఉందని హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను వెనుకబడిన అనంత,సత్యసాయి ఉమ్మడి జిల్లాలకు తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకోవడానికి ఆలోచనలో ఉందని ఈ ప్రభుత్వం అ కాలువ వడల్పు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందన్నారు.పోలవరం పూర్తి అయితే రాయలసీమ సస్యశ్యామలం అంవుతుందన్నారు.అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏవో వెంకట బ్రహ్మం,ఏఈఓ ఆనంద్ నాయక్,జగరాజుపల్లి స్థానిక నాయకులు.వనం కృష్ణారెడ్డి,వెంకటగారిపల్లి సర్పంచ్ లక్ష్మిదేవి,తదితరులు పాల్గొన్నారు.

# నేర్జాంపల్లినగ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

యల్లనూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

యల్లనూరు మండలంలోని నేర్జాంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నేర్జాంపల్లి గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా సర్పంచు గంగాదేవి, టిడిపి నాయకులు అశోక్ ఘనంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుస్తూ 3 వేల ఫించన్‌ను 4 వేల రూపాయలకు పెంచి అవ్వతాతలకు అందిస్తున్నారన్నారు. వంద రోజుల్లోనే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి చూపడంతో పరిపాలనను ఇది మంచి ప్రభుత్వం పేరిట నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో విద్యుత్, నీటి సమస్యలు వున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు మంజూరు అయిందని తెలిపారు. అలాగే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రఘునాథ, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ వీర్రాజు, టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, మాజీ జెడ్‌పిటిసి కొత్తమిద్దె రమణ, బిజెపి నాయకులు రాజేష్‌రెడ్డి, టిడిపి నాయకులు గోపాల్, శరత్‌కుమార్‌నాయుడు, డిష్ రాము, రవీంద్రారెడ్డి, వీరభూషణ్, జగన్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాం

గుంతకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

వ్యవసాయంలో శ్రమను తగ్గించుకునేందుకు రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని నాగసముద్రం గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత పాలకులు విస్మరించిన డ్రిప్, స్ప్రింక్లర్లను ప్రస్తుతం ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోందన్నారు. ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ప్రతి మంగళ, బుధవారాల్లో పొలంబడి నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయఅనుబంధ శాఖల అధికారులు పొలంబాటపట్టాలని ఆయన సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రత్యామ్నాయపంటలపై వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి మాధవి, తహశీల్దార్ రమాదేవి, మండల వ్యవసాయాధికారిని స్వాతి, ఎంఇఒ మస్తాన్‌రావు, జెడ్‌పిటిసి కదిరిప్ప, ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, టిడిపి నాయకులు బిఎస్ కృష్ణారెడ్డి, ధనాంజనేయులు, తలారి మస్తానప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రథం దగ్ధం చేసిన ఘనలో పోలీసులు నిందితుడిని అరెస్టు చేయడంపై జిల్లా ఎస్పీ, అధికారులకు అభినందనలు...

**హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి పాత్రపై దర్యాప్తు చేయాలి...ఎమ్మెల్యే కాలవ**



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కణేకల్లు మండలంలోని హనకనహాళ్ గ్రామంలో శ్రీరాముని రథాన్ని దగ్ధం చేసిన కేసులో ప్రథమ ముద్దాయిగా అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బోడిమల్ల ఈశ్వర్‌రెడ్డిని పోలీసులు గుర్తించి అరెస్టు చేయడం హర్షనీయమని, ఒక్క రోజు వ్యవధిలోనే కేసులో ముద్దాయిని పట్టుకున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నమని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంఘటనపై గ్రామస్థులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, ఇందులో ప్రధానంగా ఒక వ్యక్తి రథం షెడ్డును తాళాలు పగులగొట్టి రథానికి నిప్పుపెట్టే అవకాశం లేదని, అతనికి కనీసం నలుగు, ఐదుగురు వ్యక్తులు సహకరించి ఉంటారని అక్కడి ప్రజలు చెప్పుకోవడం నేను విన్నామన్నారు. అలాగే కేసు దర్యాప్తులో భాగంగా అనంతపురం నుండి వచ్చిన పోలీసుల్లో అత్యంత వివాదాస్పదమైన వైసిపి సానుభూతి పరుడు హెడ్‌కానిస్టేబుల్ రఘునాథ్‌రెడ్డి ఉన్నాడని గ్రామస్థులు పేర్కొన్నారన్నారు. రఘునాథ్‌రెడ్డి కణేకల్లు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించినంత కాలం వైసిపి పార్టీ నాయకులు చెప్పినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులపై అనేక తప్పుడు కేసులు పెట్టడం జరిగిందన్నారు. హనకనహాళ్ గ్రామానికి సంబంధం లేని వ్యక్తి అనంతపురం నుండి ఎందుకు ఆ గ్రామానికి వచ్చాడు, ఎవరూ రఘునాథ్‌రెడ్డిని ఈ కేసులో భాగంగా తీసుకువచ్చారో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ రఘునాథ్‌రెడ్డి ఈ కేసులో ముద్దాయిగా గుర్తించిన ఈశ్వర్‌రెడ్డికి బంధువు అన్నారు. అయితే తన బంధువును కాపాడటానికివచ్చాడా, లేదా మిగిలిన వారందని కాపాడి ఇతన్ని మాత్రమే నేను ఒక్కడినే చేశానని చెప్పాలని చెప్పడానికి వచ్చుడా అన్న విషయంపై సమగ్రమైన ధర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంగళవారం ఉదయం నుండి హెడ్‌కానిస్టేబుల్ రఘునాథ్‌రెడ్డి పై విశ్లేషించాల్సిన అవసరం ఉందని, అతను ఎవరు ఎవరితో మాట్లాడారు, ఏమి మాట్లాడారని ఇదంతా కేసు దర్యాప్తుకు అత్యంత కీలకమని ఎమ్మెల్యే కాలవ అనుమానించారు. ప్రజలు చెప్పిన దాన్ని బట్టి హెడ్‌కానిస్టేబుల్ రఘునాథ్‌రెడ్డికి ఈ సంఘటనలో ఖచ్చితంగా పాత్ర ఉందని, ముద్దాయిలను కాపాడటంలో కానీ, లేదా రథాన్ని తగలపెట్టమని చెప్పడంలో గానీ అతని పాత్ర ఉంటుందని అక్కడి ప్రజలు చెప్పారన్న అనుమానాలు ఉన్నాయని, జిల్లా ఎస్పీ రఘునాథ్‌రెడ్డి కాల్స్‌లను విశ్లేషన చేయాలని, ఎవరెవరితో మాట్లాడారో తెలుసుకోవాలని, వైసిపి నాయకులను గానీ, అరెస్టుచేసిన బోడిమల్ల ఈశ్వర్‌రెడ్డికి సంబందించిన బంధువులు కానీ వాలంటీర్‌గా పనిచేసిన ఓ వ్యక్తి ప్రమేయం కూడా ఉందని ప్రజలు చెబుతున్నారన్నారు. బోడిమల్ల ఈశ్వర్‌రెడ్డి ఒక్కడే ఈ సంఘటనకు పాల్పడి ఉండడు కాబట్టి రాముని రథం కేసులో ఎవరి పాత్ర ఉన్నా నిస్పక్ష పాత్రంగా దర్యాప్తు చేసి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

# వంద రోజుల పరిపాలనకు ప్రజలు పెట్టిన పేరు ఇది మన మంచి ప్రభుత్వం.... ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తనకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాలసముద్రం గ్రామం కొక్కంటిక్రాస్‌లో కూటమి ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రజావేదిక నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నూరు రోజులు పాలనకు ప్రజలు పెట్టిన పేరు ఇది మంచి ప్రభుత్వమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలసముద్రం గ్రామంలో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే ఆయన స్పందించి మీ సమస్యలను విడతలవారీగా న్యాయం చేకూరుస్తానని, అంతేకాకుండా గోవిందు వారిపల్లి వద్ద పొలం పిలుస్తుంది అనే కార్యక్రమంలో కందికుట వెంకటప్రసాద్ పొలాలను పరిశీలించారు. వ్యవసాయ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. అంతేకాకుండా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని ఎవరు అధైర్యపడవద్దని, దీపావళి పండుగకు గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేస్తామని, పెన్షన్లు కూడా అర్హులైన వారికి అందిస్తామని, బాలసముద్రం రైల్వే అండర్ బ్రిడ్జి కింద వాటర్ ఉండడంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, వాటిని కూడా రైల్వే మంత్రులతో కలిసి మాట్లాడి మూడు నెలలలోపల న్యాయం చేసే అలా చూస్తానన్నారు. అంతే కాకుండా హంద్రీనివ్వకావులతో సిజి ప్రాజెక్టుకు నీళ్ల అందించి రైతు కళ్ళల్లో ఆనందం చూడాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్క చెరువుకు హంద్రీనివా కాలువల ద్వారా నీళ్ల అందిస్తామని రైతాంగానికి డ్రిప్స్ దగ్గరలోనే అందించగలమని ఆయన అన్నారు. మండలంలో ప్రతి గ్రామానికి తారు రోడ్లు నిర్మాణాలు చేపడతామని ఇచ్చిన మాటలు ప్రతి ఒక్కటి నిలుపుకుంటామని ప్రజా వేదిక ద్వారా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సమిష్టిగా పని చేయండి

**- రోడ్డు ప్రమాద బాధితులకు పరిహారం అందేలా చూడాలి - జిల్లా ఎస్పి వి.రత్న**

**- కేసుల ఛేధింపులో ప్రతిభకనబరచిన పోలీసులకు ప్రశంస పత్రాలు పంపిణీ**




పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎస్పి వి.రత్న

పుట్టపర్తి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

నేరాల నియంత్రణకు పోలీసు అధికారులు, సిబ్బంది సమిష్టిగా పని చేయాలని, తద్వారా పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వసనీయతను పెంపొందించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం నందు కదిరి, పుట్టపర్తి సబ్ డివిజన్ అధికారులతో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించి ఎస్‌సి, ఎస్‌టి, ఫోక్సో, గంజాయి, హత్య, చోరీలు, ఎన్‌డిపిఎస్, గ్యాంబ్లింగ్,రోడ్డు ప్రమాదాలు తదితర కేసుల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్‌నేరాలు, మహిళల భద్రత, మాదక ద్రవ్యాలు తదితర వాటిపై కళాజాత కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, చోరీ కేసులు వెంటనే ఛేధించాలని, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి నడవడిక సరిలేక మళ్ళీ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలని, గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ మద్యం, గంజాయి, కోడిపందేలు, మట్కా, నాటుసారా వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని, లాంగ్ పెండింగ్ కేసులను విచారించి రెండు నెలల్లో పూర్తీ చేయాలని, ఫ్యాక్షన్ గ్రామాలను గుర్తించి సమస్యలు తలెత్తకుండా చూడాలని, పాతనేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి బాధ్యతగా పని చేసి పోలీస్ ప్రతిష్టను పెంచే విధంగా చూడాలని సూచించారు. ఛేధింపుల కేసులో ప్రతిభ కనబరచిన 20 మంది, సిఐలు, ఎస్‌ఐలు, కానిస్టేబుళ్ళతో పాటు హోంగార్డులకు ఎస్‌పి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సమావేశంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి, కదిరి డిఎస్‌పిలు ఆవుల శ్రీనివాసరావు, శివనారాయణ స్వామి, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిసి రాఘవేంద్ర, సిఐలు, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

**ఎస్‌పి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులు వీరే**

వివిధ కేసుల ఛేధింపులో ప్రతిభ కనబరచినసిబ్బందికి జిల్లా ఎస్‌పి వి.రత్న చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. వారిలో పుట్టపర్తి సిఐ సునీత, కొత్తచెరువు సిఐ ఇందిర, ఎస్‌ఐలు శ్రీధర్, కృష్ణవేణి, ధరణి బాబు, ఎఎస్‌ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది తిరుమల రెడ్డి, రామకృష్ణ రామయ్య, సోమశేఖర్, సౌభాగ్య, మధుసూధన్ రావు, హర్షవర్ధన్, కొండారెడ్డి, విజయ్‌కుమార్, జనార్ధన్ రెడ్డి, సౌందర్య, నారాయణమ్మ, హోంగార్డు నరసింహులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

# ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు గధికి సంబంధించి రిజిష్టర్‌ను నిర్వహించాలి

**- రైతు కుటుంబానికి రూ.లక్ష చెక్కు అందజేత - జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ**

పామిడి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు గధికి సంబందించిన రిజిష్టర్‌ను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ ఆదేశించారు. గార్లదిన్నె మండలం బూదేడు పొలంలో తనకు సంబందించిన భూమికి పట్టా ఇవ్వలేదంటూ జిల్లా కలెక్టరేట్‌లో పురుగుల మందును సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ పామిడికి చెందిన రైతు సూర్యనారాయణ చికిత్స పొందుతూ మృతి చెందటంతో మంగళవారం పామిడి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ రైతు కుటుంబాన్ని పిలిపించి రూ.లక్ష చెక్కును అందజేశారు. అక్టోబర్ 2వ తేది నుండి ప్రతి కార్యాలయాన్ని ప్రత్యక్ష్యంగా తనిఖీ చేస్తామని అందువల్ల తహశీల్దార్లు వారి వారి కార్యాలయాల్లోని రికార్డు గధుల్లో రికార్డులను క్రమపద్ధతిలో అమర్చి వాటి వివరాలను తెలిపే విధంగా సూచన కార్డులను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ కార్యాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భూమి సమస్యలు, రెవెన్యూ సేవలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనావుందని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ వెల్లడించారు. అంతకుముందు మృతి చెందిన రైతు కుటుంబాన్ని పరామర్శించిన జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ ప్రభుత్వ పరమైన ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని హామి ఇస్తూ ఆధారాలను పరిశీలించి మృతుని కుటుంబ సభ్యుల పేరిట పట్టాదారు పాసుపుస్తకాన్ని మంజూరు చేస్తామని తెలియజేశారు. ఆర్డీఓ వసంతబాబు, తహశీల్దార్ శ్రీధరమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన రైతు సూర్యనారాయణ బార్యకు చెక్కును అందిస్తున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ.

# మున్సిపల్ కార్యాలయంలో పెద్దఎత్తున అధికారుల బదిలీలు

గుంతకలు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మున్సిపల్ కార్యాలయంలో మునుపెన్నడూలేని విధంగా పెద్దఎత్తున అధికారుల బదిలీలు జరిగాయి. 24 మంది అధికారులకు స్థానచలనం కలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య గతంలో పనిచేసిన సొంతశాఖ పిఆర్, ఆర్‌డిశాఖకు బదిలీ కాగా, మున్సిపల్ ఇంజనీర్ గుర్రప్పయాదవ్ నంద్యాలకు బదిలీ అయ్యారు. డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సి.రామమూర్తి, రెవెన్యూ ఆఫీసర్ నాజీర్‌హుసేన్, అకౌంట్ ఆఫీసర్ రవిచంద్ర ఆదోనికి, మరో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ హేమచందర్‌కుమార్ గుత్తికి, టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్న మురళీమోహన్, సీనియర్ అసిస్టెంట్లు వెంకటరమణ, మురళీకృష్ణ, రాయదుర్గానికి, మెప్మా సెక్షన్ సిటీ మిషన్ మేనేజర్ భవాని అనంతపురంకు, మిగిలిన సీనియర్ అసిస్టెంట్లు భరత్‌బాబు హిందూపురం, రూపేష్‌కుమార్ ధర్మవరం, కె.స్వామిరెడ్డి డోన్‌కు బదిలీ అయ్యారు. అలాగే జూనియర్ అసిస్టెంట్లు ఖలీల్, జగన్‌మోహన్‌రెడ్డి, బి.శ్రీనివాసులు తాడిపత్రికి, మరో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు జరీనాబేగం గుత్తికి, రేవతి ధర్మవరంకు బదిలీ చేశారు. సిఒలుగా పనిచేస్తున్న మనుప్రియ, వనజాక్షి, అంజన, రామాంజినేయులును అనంతపురంకు, మధుసూదన్‌రెడ్డిని తాడిపత్రికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# కలెక్టర్‌ను కలుసుకున్న జియాలజిస్ట్ అధికారి

పుట్టపర్తి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్‌ను ఇటీవల బదిలీపై వచ్చిన జిల్లా మైన్స్, జియాలజీ అధికారి అమీర్ బాష బుధవారం వ ు ర్యా ద ప ూ ర్వ క ం గా కలుసుకున్నారు. ఈయన అన్నమయ్య జిల్లా నుండి సత్యసాయి జిల్లాకు బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలమొక్కను అందించి తనను తాను పరచయం చేసుకున్నారు.